నేడు అల్లాపూర్‌లో ఎమ్మెల్యే పర్యటన

అల్లాపూర్ : స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు అల్లాపూర్‌లో పర్యటించినట్లు కార్పొరేటర్ సబీహా బేగం తెలిపారు. గాయత్రి నగర్, ఆర్కే సొసైటీ లోని పార్కులు, రాజీవ్‌గాంధీ నగర్ బస్తీ దవాఖాన తో పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించనున్నారు. డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

శంషాబాద్ రూరల్ : నేడు వివిధ కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ షేక్‌బాషా శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తహసీల్దార్ కార్యాలయం ఏరియా, నక్షత్ర విల్లాస్, ఆర్బీ నగర్, సీఎస్‌కే కాలనీ, రాఘవేంద్ర కాలనీ, శ్రీ బాలాజీ టౌన్‌షిప్, రాళ్లగూడ, ప్రకాశ్‌నగర్, యాదవ్ కాలనీ, జై భవాని కాలనీ, ఫోర్టుగ్రాండ్, కోత్వాల్‌గూడ, మధుర నగర్, శ్రీనివాస కాలనీ, ఆదర్శ నగర్, రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో చెట్లను తొలగించడం, మరమ్మతులు చేస్తామని తెలిపారు. ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.

రోడ్డుపై .. మురుగునీరు

దుండిగల్ : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, 30 వ డివిజన్, జర్నలిస్ట్ కాలనీ నుంచి మెయిన్ రోడ్ (వాటర్ ట్యాంక్ వెళ్లే రోడ్డులో శ్రీరామ్ కుంట చెరువు, కురుమ బస్తీ మధ్యనున్న రోడ్డులో మ్యాన్‌హోల్ పొంగి పొర్లుతున్నది. రోజూ ద్విచక్ర వాహనాలు, పాదచారులు దుర్వాసన రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సృజనాత్మకతను పెంచుకోవాలి

ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న డీఈఓ విజయకుమారి

కేపీహెచ్‌బీ కాలనీ : ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి విద్యాధికారిని విజయకుమారి అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి ఉన్నత పాఠశాలలో 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు నిర్వహించిన వృత్యాంతర శిక్షణ తరగతులను ప్రారంభించారు. డీఈఓ మాట్లాడుతూ.. కాలానికి అనుగుణంగా బోధన అభ్యాసన రంగంలో మార్పులను అవలోకనం చేసుకోవాలని పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. తరగతి గదిలో సృజనాత్మకతో కూడిన బోధన ఉండాలని విద్యార్థులు సమగ్ర వికాసం సాధించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ కిషన్, ఏఎంఓ రవీందర్ రాజు, హెచ్ఎం నరేందర్ రెడ్డి, కోర్సు డీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

కూకట్‌పల్లి ఉన్నత పాఠశాలలో సైన్స్ డే వేడుకల్లో హెచ్ఎం నరేందర్ రెడ్డి, రవీందర్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

కేపీహెచ్‌బీ కాలనీ : విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని హెచ్ఎం నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఏఎంఓ రవీందర్ రాజు అన్నారు. జడ్పీహెచ్ఎస్‌లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నజీముద్దీన్, మల్లారెడ్డి, ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, వసుంధర, ముంతాజ్ బేగం, రమ్యసారిక పాల్గొన్నారు.

నిజాంపేట్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నిజాంపేటలోని జడ్పీహెచ్ఎస్‌లో సైన్స్ దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సైన్స్ టీచర్స్ సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. హెచ్ఎం రఘునాథ్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న సర్ సీవీ రామన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు పోకల శేఖర్, రాచప్ప, ప్రభాకర్ రెడ్డి, ఆంధ్రావాణి, మల్లికార్జున్ ,విజయ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

జవహర్ నవోదయలో..

శేరిలింగంపల్లి : గచ్చిబౌలిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సైన్స్ డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయభాస్కర్ అధ్యక్షత వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర ఆచార్యులు జి. వెంకటయ్య హాజరై రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సీవీ రామన్ 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఎస్. మిత్రి , అధ్యాపకులు శ్రీనివాసరావు , బి.రామచంద్రు , ఎం.చౌదరి , ఎం.ఆదినారాయణ రెడ్డి , ప్రసన్న కుమార్, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి పాల్గొన్నారు.

దుండిగల్ : సాంకేతిక నమూనాలను పరిశీలిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు వెంకటయ్య

సెంట్రల్ యూనివర్సిటీ ఘటనలో గాయపడిన కార్మికులు డిశ్చార్జ్

కొండాపూర్, ఫిబ్రవరి 28 :గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గురువారం రాత్రి చోటుచేసుకున్న ఘటనలో గాయపడిన కార్మికులు దవాఖాన నుంచి డిశ్చార్జ్ అయ్యారు. గురువారం రాత్రి నిర్మాణంలో ఉన్న భవనం పోర్టికో కుప్పకూలడంతో జరిగిన ప్రమాదంలో మొత్తం 11మంది కార్మికులు గాయపడ్డారని, ఎటువంటి ప్రాణనష్టం జరుగలేదని వర్సిటీ రిజిస్ట్రార్ దేవేశ్ నిఘమ్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల తెలిపారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని అడ్మిన్ కార్యాలయం విస్తరిస్తూ చేపట్టిన కొత్త భవన నిర్మాణం పోర్టికో స్లాబ్ గురువారం రాత్రి 8.18గంటలకు కూలిపోయింది. కొత్త భవనం పోర్టికో కోసం స్లాబ్ వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు సపోర్టు కస్ట్రక్టర్ కూలిపోయి ప్రమాదానికి దారితీసింది. ఈ భవనాన్ని సీపీడబ్ల్యుడీ ఆధ్వర్యంలో చేపడుతుండగా, ఘటన అనంతరం సీపీడబ్ల్యుడీ, ఎన్టీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు. మొత్తం 11 మంది కార్మికులు గాయపడగా, ఇద్దరు కార్మికులకు వర్సిటీ హెల్త్ సెంటర్లో ప్రాథమిక చికిత్స అందించారు. మిగిలిన 9 మందిని నల్లగండ్లలోని సిటిజన్ దవాఖాన తరలించగా, వారిలో 8 మంది శుక్రవారం ఉదయం, ఒకరు సాయంత్రం డిశ్చార్జ్ అయ్యారు.

ఘటన అనంతరం గచ్చిబౌలి పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి సైట్ సూపర్‌వైజర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కాగా వర్సిటీ యాజమాన్యం సైతం ఈ ఘటనపై మరో పిర్యాదు ఇచ్చేందుకు నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు చేయడంతో పాటు వర్సిటీలో నిర్మాణంలో ఉన్న మిగిలిన భవనాల నాణ్యతను పరిశీలించేందుకు వర్సిటీ ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీ న ఓ కమిటీని నియమించనున్నట్లు తెలిపారు. గాయపడిన కార్మికుల వైద్య ఖర్చులు కాంట్రాక్టర్ భరిస్తారని, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకున్నందుకు నివేదిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వినతిపత్రం అందజేస్తున్న వివిధ కాలనీల ప్రతినిధులు

దుండిగల్, ఫిబ్రవరి 28: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శుక్రవారం శంభీపూర్‌లోని ఆయన నివాసంలో కలిశారు. తమ తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను విన్నవించడంతోపాటు పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

'లివింగ్ టెంపుల్ ' కళా ప్రదర్శన

కొండాపూర్ : కళలను ఒకే వేదికపై ' లివింగ్ టెంపుల్ ' పేరిట ఆర్టిస్ట్, క్యూరేటర్ అన్నపూర్ణ శుక్రవారం నాలెడ్జ్ సిటీలోని టీ వర్క్స్‌లో ఏర్పాటు చేశారు. ఫైనాన్స్ కమిషన్ సెక్రటరీ స్మితాసబర్వాల్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మూడురోజులు కొనసాగనున్న ప్రదర్శనలో 31 మంది ఆర్టిస్టులు 100 చిత్రాలు, శిల్పాలు, ఇన్సాలేషన్లను ప్రదర్శనలో ఉంచారు. పెయింటింగ్స్, స్కల్ప్చర్, ఇన్సాలేషన్, పెయింటింగ్స్, ప్యానల్ డిస్కషన్లు ప్రదర్శనలో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో తోట తరణి, కేకే మహమూద్, అమర రమేశ్, తేజస్విని, కల్పనా రమేశ్, కళాకారులు పాల్గొన్నారు.

పండుగలు సామరస్యంగా జరుపుకోవాలి

బాలానగర్ : పండుగలు సామరస్యంగా జరుపుకోవాలని బాలానగర్ సీఐ నరసింహా రాజు అన్నారు. శుక్రవారం పీఎస్ ప్రాంగణంలో ముస్లింలతో సమావేశం నిర్వహించారు. రంజాన్ నేపథ్యంలో నమాజ్ సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా మసీదు పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు రామనారాయణ, హాజీ మియా, సరళ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

కొండాపూర్ : ట్రాఫిక్ నియమాలను పాటించాలని మాదాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (SCSC) ఆధ్వర్యంలో శుక్రవారం మాదాపూర్‌లోని లెమన్ ట్రీ హోటల్ సమీపంలో అవగాహన కల్పించారు వాహనదారులు హెల్మెట్, బెల్టులు ధరించాలని సూచించారు. కార్యక్రమంలో SCSC మేనేజర్ కేశవ్, ట్రాఫిక్ వలంటీర్లు, ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు.



కొండాపూర్, ఫిబ్రవరి 28 : కొండాపూర్‌లోని 8వ పోలీస్ బెటాలియన్‌లో సేవలందిస్తూ శుక్రవారం పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్ఐ కే రాముని బెటాలియన్ అదనపు కమాండెంట్ బి.వి.రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు ఎస్. రాంబాబు, ఎం. రహమాన్, ఎం. పార్థసారథి రెడ్డి, బి. సీతారాం, ఎం. నాగభూషణం, బెటాలియన్ అధికారుల, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ నాయకులపై కేసు నమోదు

దుండిగల్, ఫిబ్రవరి 28: ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో గెస్ట్ హౌస్ నిర్మించడంతోపాటు అధికారులకు ఫిర్యాదు చేసిన వారిపై వాట్సాప్ కాల్ చేసి చంపేస్తానని బెదిరింపులకు పాల్పడిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ నాయకుడితో పాటు అతడి సోదరుడు మరో ఇద్దరిపై బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గండి మైసమ్మ దుండిగల్ మండలం, దుండిగల్ గ్రామ పరిధిలోని సర్వే నం. 454 అసైన్డ్ భూమిలో కుతుబుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్‌గా పనిచేస్తున్న శేఖర్ యాదవ్, అతడి సోదరుడు మహేశ్ యాదవ్‌గెస్ట్ హౌస్ నిర్మిస్తున్నాడంతో ఆకుల సతీశ్ సదరు నిర్మాణంపై జిల్లా కలెక్టరేట్ తో పాటు మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇటీవల అధికారులు గెస్ట్‌హౌస్‌ను కూల్చివేశారు. దీని మనసులో పెట్టుకున్న మహేశ్‌యాదవ్, శేఖర్ యాదవ్‌లు సతీశ్ కు వాట్సాప్ కాల్ చేసి చంపేస్తామని దీంతో ఆయన ఆధారాలతో సహా బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు పోలీసులు లీగల్ ఒపీనియన్ తీసుకొని శేఖర్ యాదవ్‌తో పాటు అతని సోదరుడు మహేశ్ యాదవ్ మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు భక్తరామదాసు జయంతి ఉత్సవాలు

రవీంద్రభారతి : ఆధ్యాత్మిక తెలంగాణగా తీర్చిదిద్దే లక్ష్యంగా సీఎం ఆదేశాల మేరకు భక్త రామదాసు జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల తెలిపారు. శుక్రవారం కళాభవన్‌లో విలేకరులకు విశేషాలు వెల్లడించారు. మార్చి 2వ తేదీ హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్త రామదాసు జయంతి ఉత్సవాలు జరుగుతాయని అలేఖ్య వెల్లడించారు. తమిళనాడు తిరువయ్యార్‌లో జరిగే త్యాగరాజ ఆరాధనోత్సవాల మాదిరిగా తెలంగాణలో భక్తరామదాసు జయంతి ఉత్సవాలను అధికారింగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ౨ జిల్లాల నుంచి 26 సంగీత గాన బృందాలు తమ పేర్లను చేసుకున్నాయని, 600 మందికిపైగా సంగీత కళాకారులు పాల్గొంటారని తెలిపారు. ఉత్సవాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభిస్తారని తెలిపారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మితాసబర్వాల్ పాల్గొంటారని తెలిపారు. నవరత్న శ్రీరామ కీర్తనల బృందగాన గోష్ఠితో ప్రారంభమయ్యే ఉత్సవాలలో సంగీత విద్యాంసులు పద్మశ్రీ డా.ఎల్ల వెంకటేశ్వర రావు, పద్మశ్రీ డా.శోభారాజు పాల్గొంటారని తెలిపారు.

స్వచ్ఛమైన నీటి వనరులుగా చెరువులు

మియాపూర్, ఫిబ్రవరి 28 : మురుగునీటికి ఆనవాళ్లుగా ఉన్న చెరువులను సుందరీకరించి పరిశుభ్రమైన నీటి వనరులుగా తీర్చిదిద్దుతామని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. ప్రతి చెరువును తాగునీటి తటాకాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సంస్థలతో ముందుకు సాగుతామన్నారు. సీఎస్ఆర్ నిధులతో సుందరీకరించనున్న గురునాథం, నాయనమ్మకుంట, మీది కుంట పటేల్ చెరువు, రామ సముద్రం, పెద్ద కుడి చెరువులను మల్లిగ్వాడ్ సంస్థ ప్రతినిధి , లేక్ మాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగ్వాడ్ సహా ఇతర ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ శ్రీకాంత్ శుక్రవారం పరిశీలించారు. చెరువుల పునర్జీవం కార్యక్రమంలో భాగంగా మిషన్ మియాపూర్ నినాదంతో డివిజన్ పరిధిలోని చెరువులన్నింటిని సీఎస్ఆర్ నిధులతో పూర్తిస్థాయిలో సుందరీకరించి స్వచ్ఛమైన నీటికి కేంద్రాలుగా తీర్చి దిద్దుతామని శ్రీకాంత్ పేర్కొన్నారు. చెరువు స్థలాలు కబ్జాకు గురికాకుండా పటిష్టమైన బండ్ , వాకింగ్ ట్రాక్ , పచ్చదనం ఇతర ఆహ్లాదకరమైన వాతావరణ పరిస్థితులను కల్పిస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. మల్లిక్వాడ్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రామ్, చైతన్య పాల్గొన్నారు.

మియాపూర్ పటేల్‌కుంట చెరువును పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్ ఆనంద్ మల్లిక్వాడ్

ఎల్ ఆర్ఎస్ ఫీజుపై 25 శాతం రాయితీ

మియాపూర్ , ఫిబ్రవరి 28 : ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫీజుచెల్లింపులో 25 శాతం రాయితీని ప్రకటించారు. 2020 స్కీంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారికి రాయితీ వర్తిస్తుంది. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో బల్దియా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జడ్సీ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. డెస్క్‌ను బల్దియా అదనపు సీసీపీ గంగాధర్, జోనల్ సీపీ శ్యాంకుమార్, ఏసీపీ సాయిబాబా పరిశీలించారు. జడ్సీ మాట్లాడుతూ.. అనధికారిక ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు 2020 లో రూ .వెయ్యి రుసుం చెల్లించిన దరఖాస్తుదారులు అవకాశాన్ని వినియోగించుకోవచ్చునన్నారు. పూర్తి ఫీజును మార్చి 31 లోగా చెల్లిస్తే.. 25 శాతం రాయితీ లభిస్తుందన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉండి సేవలను అందిస్తారన్నారు. నిర్దారితకాలంలో స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. దరఖాస్తులో పొందుపరిచిన సెల్ నంబర్లకు ఫీజు చెల్లింపు సమాచారం చేరిందన్నారు. దరఖాస్తు పురోగతి, ఫీజు చెల్లింపు సమాచారం, డాక్యుమెంట్ల పరిశీలన సహా ఇతర అంశాలపై సందేహాలున్నా హెల్ప్‌డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవచ్చునని జడ్సీ పేర్కొన్నారు. హెల్ప్‌డెస్క్ నం.9391869141 లో సంప్రదించాలని సూచించారు. కొత్తగా దరఖాస్తులు స్వీకరించబడని ప్రజలు విషయాన్ని గుర్తించాలని కోరారు. అవగాహన నిమిత్తం బ్యానర్లను ఏర్పాటు చేశామన్నారు.

జోనల్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను పరిశీలిస్తున్న బల్దియా అదనపు సీసీపీ గంగాధర్, జోనల్ సీపీ శ్యాంకుమార్, ఏసీపీ సాయిబాబా

కూకట్పల్లి జోన్ ఆఫీస్ లో ఎల్ ఆర్ఎస్ హెల్ప్ డెస్క్

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 28 : కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ను సద్వినియోగం చేసుకోవాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జోనల్ ఆఫీస్‌లో ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించారు. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల చార్జీలను మార్చి 31లోగా చెల్లిస్తే 25% రాయితీ లభిస్తుందన్నారు. అనుమతి లేని లేఔట్లను క్రమబద్ధీకరించుకునేందుకు చక్కటి అవకాశం అన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులపై సందేహాలను నివృత్తి చేసేందుకు ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భాషాసాహిత్య పరిశోధనల్లోనూ 'డిస్కవరీ' మొదలైంది

కొండాపూర్, ఫిబ్రవరి 28 : భాషా సాహిత్యరంగాల్లో ప్రత్యేకమైన అధ్యయన విశేషం కావాలని సాహిత్య చరిత్రకారుడు, పరిశోధకులు, డా.సుంకిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. హెచ్‌సీయూలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ముగింపు సభలో డా.సుంకిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కర్ణాల శాసనానికి సంబంధించిన విశేషాలు తెలియజేయడంతో తెలుగు భాషకు ప్రాచీన హోదా లభింప చేయడానికి దోహదపడిందని, పరిశోధనలే మానవ విజ్ఞానానికి దోహదపడే ప్రధానమైన అంశాలని విశ్వవిద్యాలయాల్లో పరిశోధన కొనసాగాల్సిన ఓ గొప్ప సాహితీ కృషి అన్నారు. సమావేశానికి తెలుగు శాఖ అధ్యక్షులు, సదస్సు సంచాలకులు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించారు. అమెరికా నుంచి విచ్చేసిన ప్రకాశిక త్రైమాసిక పత్రిక ప్రధాన సంపాదకులు, సీనియర్ ప్రొ. కొవ్వలి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. అమెరికాలో అండర్ గ్రాడ్యుయేట్ స్థాయి నుంచే పరిశోధనావిధానంపై అవగాహన కలిగిస్తారని, అటువంటి కోర్సులు భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు కలిగించాలని అభిప్రాయపడ్డారు. కళాశాల, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు క్రిటికల్ థింకింగ్, క్రిటికల్ రీడింగ్ అంశాలు పెడితే సరైన ఫలితాలనిస్తాయని సూచించారు. సదస్సులో తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య పి.వారిజారాణి, ఆచార్య త్రివేణి వంగరి, డా.భూక్య తిరుపతి, డా.బి.భుజంగరెడ్డి, డా.పి.విజయ్ కుమార్, డా.బాశెట్టి లత, ఆచార్య రెడ్డి శ్యామల, ఆచార్య పి.కనకయ్య, డా.సంగనభట్ల నరసయ్య, డా.ఎస్.రఘు, డా.డి.విజయకుమారి, డా.రత్నశేఖర్, డా.జడా సుబ్బారావు, డా.గంగిశెట్టి లక్ష్మీనారాయణ, డా.పసునూరి రవీందర్ వివిధ పరిశోధన అంశాలపై పత్ర సమర్పణ చేశారు.



కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సెంట్రల్ పార్క్ సంక్షేమ సంఘం ప్రతినిధులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సెంట్రల్ పార్క్ కాలనీలో నెలకొన్న అంతర్గత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. శుక్రవారం కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కొంపల్లి కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. కాలనీలో హాస్టల్స్ ఉండడంతో డ్రైనేజీ సమస్య ఏర్పడిందని, పార్కు స్థలాన్ని కొందరు కబ్జా చేసిశారని కమిషన్ వివరించారు. నిత్యం విద్యార్థులు, యువతతో రద్దీగా ఉండే పార్కులో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

స్పందించిన కమిషనర్ కృష్ణారెడ్డి మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామనని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం చైర్మన్ బి.శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, ప్రధాన కార్యదర్శి జెమ్మి దేవేందర్ పాల్గొన్నారు.

గృహిణి ఆత్మహత్య

కేపీహెచ్‌బీ కాలనీ : గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన కేపీహెచ్బీ కాలనీ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 6వ ఫేజ్ లోని ప్లాట్ నం. 204, ఎస్‌వీఎస్ ఎలిజెంట్, అబ్రూచి బురుచి బిల్డింగ్‌లో బండ్ల పూజశ్రీ (31) భర్త సునీల్‌తో ఉంటుంది. ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న ఆమె శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. మృతికి కారణాలు తెలియ రాలేదు. సోదరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో ..

కుత్బుల్లాపూర్ : విద్యుదాఘాతానికి కార్మికుడు మృతి చెందిన ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. బోయిగూడ, సికింద్రాబాద్‌కు చెందిన కరుణకుమార్ (41) సుభాష్ నగర్, మయూరి అసోసియేట్ ప్రింటింగ్ కంపెనీలో కటింగ్‌మిషన్ ఆపరేటర్. అతడి తల్లిదండ్రులు చనిపోగా కుటుంబ కలహాలతో భార్య తల్లిగారి ఇంటికి వెళ్లింది. ఒక్కడే కంపెనీ దగ్గరే పని చేసుకుంటూ ఉన్నాడు. శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో మిషన్ ఆన్ చేసి పవర్ పానెల్ దగ్గరకు వెళ్లి బటన్ నొక్కుతుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడు. తోటి కార్మికులు రామ్రాజ్ దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందాడని నిర్ధారించారు. మృతుడి సోదరుడు తరుణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

All the general public are hereby informed that my client is intending to Purchase open Plot bearing Plot No.51, in Survey No.61/AA admeasuring 586 Sq.Yds. or equivalent to 489.89 square meters, in "Shilpa Park" approved by HUDA layout Permit No. 3465/MP28/ HUDA/96, dated 24-8-1996, situated at Kondapur Village, Sheri Lingampally Mandal and Municipality, R.R.Dist from Smt.Nagubadi Sandhya D/o Late Vegunta Narasimha Rao R/o 1145, West 34th Place, Chicago-60608, Illinois, U.S.A. bounded by **North :** Plot No.50, **South:** Plot No.52, **East:** 50'